



రాజకీయ అవినీతి అంతానికి యువత నడుంబిగించాలని ఏబీఎన్ 'ఆంధ్రజ్యోతి' మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ పిలుపునిచ్చారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో సోమవారం రాత్రి ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి నిర్వహించిన 'యంగిస్థాన్' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సమాజంలోని అన్ని రంగాల్లో అవినీతి పెరిగినట్లే రాజకీయ రంగంలోనూ అవినీతి పెరింగిందని చెప్పారు. వీటిపై ప్రశ్నించే తత్వం వచ్చినప్పడే అవి నీతి నిర్మూలన సాధ్యమవు తుందని తెలిపారు. చదువుకుంటూనే వారి పరిధిలో కొంత సమయా న్ని వెచ్చించాలని కోరారు. అనంతరం పలువురు విద్యార్థులు వర్తమాన రాజకీయాలపై అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.

# యువత ప్రశ్నించేతత్వం అలవర్చుకోవాలి

- ఆన్‌లైన్, గుంటూరు



కార్యకమంలో ప్రసంగిస్తున్న రిజిస్ట్రార్ లీలామోహనరావు



చర్చలో పాల్గొన్న విద్యార్థులు



కార్యక్రమాన్ని చర్చా ప్రాంగణం బయట తిలకిస్తున్న విద్యార్థులు

## సమాజం గురించి ఆలోచించే సమయం ఏదీ..



**లక్ష్మీస్వాతి**

వారంలో ఆరు రోజులు కార్యాలయాల్లోని బ్లాకులకే పరిమితం అయి ఉండే ఉద్యోగులకు సమాజం గురించి ఆలోచించే సమయం ఉంటుందా? ఒకవేళ ఉన్నా చర్చలో పాల్గొనేవారు ఎంతమంది ఉంటారనే ప్రశ్నకు సమాధానం ఉండదు. సమాజానిక బాధ్యత ఉన్న వారంతా ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొంటనేనే ఫలితం ఉంటుంది. వారిని ఏకతాటిపైకి తీసుకువచ్చే బాధ్యతను మీడియా తీసుకోవాలి.

## ప్రశ్నిస్తాం ..సరే తర్వాత మా పరిస్థితి ఏమిటి ?



**కరిష్మ**

అక్రమాలు జరుగుతున్నప్పుడు ప్రశ్నించాలనే ఆలోచన మాకు ఉంది. అయితే తరువాత మాపై ఒత్తిడి తీసుకు వచ్చి ఇబ్బందుల పాలు చేస్తారనే భయం వెంటాడుతుంది. ఫలితంగా కెరీర్ దెబ్బతిని ఇంట్లో తల్లి దండ్రులు ఆందోళన చెందుతారు. మాకు సంఘీభావం తెలిపేందుకు కొన్ని సంస్థలు సంఘటితం కావా లి. అప్పుడు మాలో మానసిక స్థయిర్యం పెరుగుతోంది.

## నీచమైన స్థితికి దిగజారుతున్నారు..



**చతుర్వేది**

కొంతమంది నాయకులు ప్రచారం కోసం నీచమైన స్థితిని దిగజారుతున్నారు. అసలు వారు ఆందోళన ఎందుకు చేస్తున్నారో వారికి తెలియదు. రోడ్డున పడి చొక్కలు చించుకోవడం మినహా వారికి మిగతా విష యాలు తెలియదు. ఇటువంటి నాయకులు ఉన్న సమాజంలో యువత ఇంకా చైతన్యవంతం కావా ల్సిన అవసరం ఉంది.

## ఎన్నికలకు దూరంగా ఉన్నా ఉపయోగం ఏమిటి ?



**హరిక స్రవంతి**

మాకు నచ్చని రాజకీయ నాయకుడు పోటీలో లేడని తెలిసి ఓటు వేయకుండా దూరంగా ఉంటాం. అయితే దీనివల్ల పెద్దగా ప్రయో జనం లేదు. మా ఓట్లను మరి కొం దరు వేస్తు న్నారు. దీనివల్ల చివరకు ప్రజలే నష్టపోతు న్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి మా వంతు కృషి చేయడానికి ప్రయత్నించినా మా గోడు వినేవారు ఉండటం లేదు.

## మా బాధ్యతల్ని గుర్తు చేశారు..



**శరణ్య**

రాజకీయాల విషయంలో నిద్రాణమై ఉన్న యువత చైతన్యాన్ని 'ఏబీఎన్' యంగీస్థాన్ మెలుకొలిపింది. సమాజాన్ని గాడిలోపెట్టి పనిలో మేము కూడా పాలుపంచుకుంటాం. అవినీతి నాయకుల్ని ప్రశ్నించే తత్వాన్ని, సక్ర మమైన సమాజ నిర్మాణానికి మావంతు కృషి చేస్తాం. చేయూతనిస్తాం.

## ఒక ప్రాంతం కోసం రాజకీయ చేయడం తగునా..



**బాలు**

ఒక ప్రాంతం కోసం ఆందోళన చేస్తున్న రాజ కీయ నాయకుల వెంట అనేక మంది నడుస్తు న్నారు. అదే అవినీతిపై పోరాడుతున్న వారితో ఎంతమంది నడుస్తున్నారు. ఏ నాయకుడి అవి నీతి గురించి ప్రశ్నించినా వారికి పుట్టగతులుం టాయా. ఇది సమాజంలో క్షేత్రస్థాయి నుంచి రావాలి. అప్పుడే ప్రక్షాళన ప్రారంభమౌతుంది. ఇందుకు మావంతు సహకారం అందిస్తాం.

## అవినీతి విశృంఖలమైపోయింది - ఇందిరాజ్



అనేక శాఖల్లో అవినీతి విశృంఖలమై పోయింది. ఎందుకు? ఎమిటీ? ఎలా? అనే విషయాల్లో యువత చైతన్యవంతులైనప్పుడు అధికారులు, నాయకుల పనితీరులో మార్పువస్తుంది. దీనికి కొంత సమయం పట్టినా తుదకు న్యాయ్యమే గెలుస్తుందనే విషయాల్ని యువత విస్మరించకూడదు

## యువతలో కొత్త ఉత్సాహం వచ్చింది- వరుణ్



రెండు గంటల పాటు మనసులో ఉన్న అభిప్రాయాల్ని యువత వ్యక్తం చేసింది. దీనివల్ల ఎంతో ప్రయోజనం ఉంటుంది. నైతికవిలువకలకు వారు ప్రాధాన్యత ఇస్తారు. భావి పౌరులుగా తమ బాధ్యతల్ని సక్ర మంగా నిర్వర్తిస్తారు.

## మార్పునకు శ్రీకారం - రమ్య



సమాజంలో యువత బాధ్యతను తెలియజేస్తూ ఏబీఎన్ మార్పునకు శ్రీకారం చుట్టడం హర్షణీయం. ఇటవంటి ప్రయోజిత కార్యక్రమాలు మరన్ని నిర్వహిస్తే మార్పు క్రమంగా వస్తుంది. యువత ఆలోచనల్లో మార్పు తప్పనిసరిగా వస్తుంది.

## యంగిస్థాన్ దిశానిర్దేశం - రాఘవ



ఏబీఎన్ ఆంధ్రజ్యోతి నిర్వహించిన యంగీస్థాన్ కార్యక్రమం యువతలో చైతన్యానికి నాంది పలికింది. ఇటువంటి కార్యక్రమాల వల్ల యువతలో నిద్రాణమై ఉన్న ఆలోచనలు కొత్తరూపం దాలుస్తాయి.

## జ్ఞాన జ్యోతులు వెలిగించారు - అభిషేక్



యువతలో జ్ఞాన జ్యోతులు వెలిగించారు. కార్యక్రమం వల్ల అనేక మంది ఆలోచించడం ప్రారంభించారు. రాజకీయాల్ని ప్రక్షాళన చేయా లనే ఆలోచన వారిలో వస్తుంది. ఇది కొంతవరకు మంచిదే కదా!

## దిశా నిర్దేశం చేసే చానల్స్ ఏవీ



**వినోద్ కుమార్, మనోజ్**

యువతను సన్మార్గంలోపెట్టి సమాజ హితం కోసం దిశాని ర్దేశం చేసే టీవీ చానల్స్ ఎన్ని ఉన్నాయో మాకు అర్థం కావడం లేదు. ఒకవైపు అశ్లీలత గురించి చెబుతునే అశ్లీలాన్ని గుప్పిస్తున్నారు. ఇది ఎంతవరకు న్యాయం. సమాజాన్ని, యువతను ఇలాగేనా దిశానిర్దేశం చేసేది.

## రైతుల్ని ఏ విధంగా ఆదుకోవాలో తెలియదు



**రవితేజ, మల్లికార్జున్**

రైతుల కోసం ఆందోళన చేస్తున్న నాయకుల్లో అనేక మందికి రైతుల్ని ఏవిధంగా ప్రభుత్వం అదుకోవాలో తెలికుండా మాట్లాడుతున్నారు. ఏ పంటకు ఎంత నష్టపరిహారం ఇవ్వాలో తెలియని వారు ఆందోళన చేస్తున్నారు. ఇది రైతు ప్రయోజా నాలను కాపాడే విధానం ఎలా అవుతుందో వారికే తెలియాలి.

కార్యక్రమాన్ని తిలకిస్తున్న విద్యార్థులు



## ప్రయత్నం చేస్తున్నా ఫలితం లేదు..



**మిశ్రా**

హోటల్స్‌లో బాల కార్మికులు ఎంతోమంది పనిచేస్తు న్నారు. మీరు ఎందుకు పనిచేస్తున్నారు. చదువుకోవచ్చు కదా అని వారిని మార్చలని ప్రయత్నిస్తే వారే మాకు పాఠాలు చెబుతున్నారు. మీరు డబ్బుఖర్చుపెట్టి చదువు కుంటున్నారు? మేము డబ్బు సంపాదించి మా కుటుం బాన్ని పోషిస్తున్నామని వారి నుంచి సమాధానం వస్తుంది. దీనికి మేము ఎం చెప్పాల్లో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇక మార్పు ఎప్పుడు వస్తుంది.

## నిరంతరంగా కొనసాగాలి



**మహేష్**

యువతలో చైతన్యం తీసుకువచ్చే ఇటువంటి కార్య క్రమాలు నిత్యం కొనసాగిస్తే ప్రయోజనం ఉంటుంది. దీనికి మీడియా బాధ్యత తీసుకోవాలి. ముందు మన ఇంటిని సరిదిద్దుకుంటే సమాజం దానంత అదేబాగుపడుతుంది. ఇది యువత నుంచే ప్రారంభం కావాలనే విషయాన్ని తెలియజేశారు.

## డబ్బు ఉంటేనే రాజకీయాలు



**స్వాతి**

రాజకీయ నాయకుడిగా ఎదగాలంటే డబ్బు ఉండాలి. నేడు ఏ చిన్న పదవికి పోటీ చేయా లన్నా లక్షలు కుమ్మరించాల్సి వస్తోంది. ఇటు వంటి పరిస్థితి ఉంటే మంచి నాయకులు ఎలా వస్తారు. డబ్బు ఉన్నవారే నాయకులు అవు తారు. ఇది అందరికి సాధ్యమయ్యే పనేనా?

## ప్రమాణం చేయించి గాడిలో పెట్టారు



**శ్రావణ్య**

ఇక్కడ తెలుసుకున్న అంశాల్ని సమాజంలో కొంతమంది అయినా పాటించేలా ఏబీఎన్ కృషి చేసింది. ఇందుకు ప్రమాణం చేయిం చారు. ఫలితంగా కొంతమంది యువతన్నా మాటకు కట్టుబడి ఉండి మార్పునకు కారణ మౌతారు.



## తప్పంతా ప్రజలదే కాదు

**రాధ**

ప్రజలు తప్పు చేస్తున్నందు వల్లే రాజకీ యాలు భ్రష్టుపట్టిపోయాయి. ప్రజల్ని ప్రలో భపెట్టడానికి నాయకులు ప్రయత్నిస్తున్నారు. కొంతమంది వారికి ఆర్థిక ఇబ్బందుల కార ణంగా ప్రలోభాలకు లొంగుతున్నారు. అంతే కాని వారిలో నీతిలేక కాదు.

## వేమూరి రాధాకృష్ణను స్ఫూర్తిగా తీసుకోండి

**విజ్ఞాన్ వర్సిటీ వీసీ రత్తయ్య**

'పనిని తపస్సుగా భావించి నిర్వహించే వారు ఏ రంగంలో అయినా స్వల్ప కాలం లో నాయకులుగా ఎదుగుతారు. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ. చిన్న స్థాయి నుంచి స్వయం కృషితో ఎదిగిన ఆయన జీవితాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగేందుకు కృషి చేయాలి. వర్తమాన రాజకీయాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి. విద్యా ర్థుల్లో రాజకీయాల పట్ల సరైన అవగాహన ఉండటం లేదు. రాజకీయాలను యువత పట్టించుకోవటం లేదు. ఎన్నికలప్పుడు మొక్కుబడిగా ఓటు వేసి వస్తున్న పద్ధతి మార్చుకొని రాజకీయాల పట్ల స్పష్టమైన అవగాహన పెంచుకోవాలి. దిన పత్రికలు చదవటం అలవాటుగా మార్చుకుంటే, సామాజిక స్పృహ పెరుగుతుంది.